## పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య

పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు.ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు.సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

## జగన్ కు షాక్: విజయసాయిరెడ్డి పార్టీ ప్లాన్

సందర్భంగా, వైసీపీ అధినేత జగన్ పై విజయసాయిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. అంతే కాక, జగన్‌కి ఒక సవాల్ లాగా, అవసరమైతే తాను పార్టీ ఏర్పాటు చేస్తానని సంచలన ప్రకటన కూడా చేశారు.

లిజగన్‌కి సందేశం:విజయసాయిరెడ్డి హాట్ కామెంట్స్ ప్రకారం, వైఎస్ జగన్ చుట్టూ ఉన్న వారిలో నిబద్ధత లేని వ్యక్తులు ఉన్నారని, వారంతా ఒక "కోటరీ"గా ఏర్పడి ఉన్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా తన విషయంలో, జగన్ కోటరీ ఆయనను పూర్తిగా డైవర్ట్ చేస్తున్నట్లు విజయసాయిరెడ్డి ఫైర్ అయ్యారు. జగన్ అలాంటి మాటలు వినకూడదని, కానీ తన మంచి సూచనలను కూడా వినాలని ఆయన స్పష్టం చేశారు.

లిఏ పార్టీకి చెందినవారూ కాదు:తన ప్రస్తుత జీవితం రైతుగానే ఉందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఆయన ఏ రాజకీయ పార్టీలోనూ చేరే ప్రయత్నం చేయలేదని, ఏ పార్టీ నుంచి పిలుపు రాలేదని చెప్పారు. కొన్ని ఒత్తిళ్లు వచ్చినప్పటికీ, ఆయన దానిని తిరస్కరించారని, అవసరమైతే పార్టీ ఏర్పాటు చేయడానికి వెనకాడని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలనేది ఆయన ప్రణాళికలో లేదని, కానీ అవసరమైతే అది ఖచ్చితంగా జరిగేది అని చెప్పేశారు.

లిసైరా నరసింహారెడ్డి జిల్లా:విజయసాయిరెడ్డి తెలిపారు, ఏపీలో పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్, వైఎస్సార్ వంటి ప్రముఖుల పేర్లతో జిల్లాలు ఏర్పడినప్పటికీ, సైరా నరసింహారెడ్డి పేరు ఉన్న జిల్లా లేదు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ఆ జిల్లా ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర సమరయోధుని గౌరవించాలని సూచించారు. అదనంగా, శ్రీకాకుళంలో రెడ్డి సంక్షేమ సంఘం భవనం నిర్మాణ ఖర్చును పూర్తి స్థాయిలో భరిస్తానని హామీ ఇచ్చారు.

లిపవన్ కళ్యాణ్ తో స్నేహం:తనకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో రెండు దశాబ్దాలుగా స్నేహం ఉందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఎప్పుడూ పవన్‌ని విమర్శించలేదని, ఇతరులు ఏం అనుకున్నా, ఇప్పుడు ఆయన రైతుగా మాత్రమే ఉన్నాడు అని చెప్పాడు. అవసరమైతే పార్టీ ఏర్పాటు చేస్తానని సంచలన ప్రకటన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చర్చాస్పదంగా మారింది.

## ఏడు నెలల్లోనే రూ.48 వేల కోట్ల రెవెన్యూ లోటు.

ఏర్పడినట్లు కాగ్ నివేదిక స్పష్టం చేస్తోంది.

ఖర్చుల నియంత్రణలో విఫలమవడంతో రుణభారం కూడా ఆకాశాన్నంటుతోంది. ఈ ఏడాది మొత్తం రూ.79,927 కోట్ల రుణాలు తీసుకోవాలని బడ్జెట్‌లో ప్రకటించగా, ఏడు నెలల్లోనే రూ.67,283 కోట్లు అప్పు చేశారు. అంటే సంవత్సరం లక్ష్యంలో 84 శాతం రుణాలు ఇప్పటికే పూర్తయ్యాయి. మిగిలిన ఐదు నెలల్లో రాష్ట్రం మరింత రుణగ్రస్తమవుతుందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాగ్ నివేదిక రాష్ట్ర ఆర్థిక నిర్వహణలో తీవ్ర లోపాలను బయటపెట్టింది. రెవెన్యూ లోటు, తక్కువ ఆదాయం, అతి వేగంగా పెరుగుతున్న రుణభారం %–% ఈ మూడూ కలిసి ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థిక సంక్షోభం వైపు నెట్టే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని అదుపు చేయకపోతే రాబోయే రోజుల్లో ప్రజలపై పన్ను భారం పెరగడం లేదా అభివృద్ధి పనులు నిలిచిపోవడం తప్పదు.

## ఏలూరు జిల్లాలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

రోడ్డు మార్గం ద్వారా మళ్లీ రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్ట్‌కు పవన్ బయలుదేరి వెళ్లారు. డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో ద్వారకా తిరుమల మండలం ఐ.ఎస్. జగన్నాథపురంతోపాటు పరిసర ప్రాంతాల్లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

## పుట్టపర్తిలో లోకేశ్ ప్రజాదర్బార్..



ఈ సందర్భంగా ఆయనకు వినతులు వెల్లువెత్తాయి. ప్రజలు, కార్యకర్తల నుంచి వచ్చిన వినతులను ఆయన స్వీకరించారు. వారి సమస్యలను ఆయన సావధానంగా విన్నారు. ఈ సమస్యలు పరిష్కరిస్తానని ఈ సందర్భంగా వారికి మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. అందుకు సంబంధించిన అంశాలను.. తన ఎక్స్ ఖాతా వేదికగా మంత్రి నారా లోకేశ్ వివరించారు.

# ప్రభుత్వ హాస్టల్స్ లో వైద్యాధికారుల తనిఖీ..

### మానసిక అనారోగ్య సమస్యలపై కౌన్సిలింగ్






**గోకవరం నవంబర్ 23 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** గోకవరం మండలం గోకవరం నందు పి. హెచ్. సి జి. కొత్తపల్లి వైద్యాధి కారులు డా. తిరన్, డా. నిఖిత ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం గోకవరం మరియు కొత్తపల్లి నందు గల ప్రభుత్వ హాస్టల్స్ నందు మెడికల్ క్యాంప్స్ మరియు స్టూడెంట్స్ కు మానసిక ఆరోగ్య సమస్యలు ను ఏ విధంగా ఆధిగమించాలో తెలిపారు. ఈ సందర్భంగా గోకవరం సంజీవయ్య నగర్ జి–4 లోని సాంఘిక సంక్షేమ హాస్టల్, ఎస్. టి. పోస్ట్ మెట్రిక్ బాయ్స్ హాస్టల్ ఏమ్. ఆర్. ఓ. ఆఫీస్ క్యాంపస్ వద్ద,జి–4, మరియు ఎస్.

టీ గర్ల్స్ హాస్టల్ అచ్చియ్యపేట, గోకవరం –2 నందు కొత్త పల్లి లో కామరాజుపేట ప్రభుత్వ గర్ల్స్ హాస్టల్ తనిఖీ చేసి, అక్కడ స్టూడెంట్స్ కు వివిధ అనారోగ్య సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్త లు కౌన్సిలింగ్, మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిచికిత్స మరియుహాస్టల్ కొన్ని సలహా లు సూచనలు ఇచ్చారు. అనారోగ్యం వున్నవారు కి మందులు పంపిణీ చేసారు. ఈకార్యక్రమం లో హాస్టల్ వార్డెన్స్ సూర్యం, రామకృష్ణ,

శంభుడు వైద్య సిబ్బంది పవన్, విశ్వనాధం,మౌనిక, అనూష, బాపనమ్మ,ఆశాలుపాల్గొన్నారు

## వివాహ మహోత్సవానికి హాజరైన కొమ్మాలపాటి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** గుంటూరు నగరంలో ఇన్నర్ రింగ్ రోడ్‌లోని శ్రీ కన్వెన్షన్ నందు బీజేపీ పార్టీ నాయకులు చందు సాంబశివరావు కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

## పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి ఎంపీ పెమ్మసాని





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** మేడికొండూరు మండలంలో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో గుంటూరు పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయక మంత్రి వర్యులు పేమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి పాల్గొన్న గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ .మేడికొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ అదనపు గదులకు కేంద్ర సహాయక మంత్రి వర్యులు పేమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి శంకుస్థాపన.

అనంతరం మేడికొండూరు నుంచి గుండ్లపాలెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మేడికొండూరు మండలం గుండ్లపాలెం గ్రామంలో, అంతర్గత రహదారులకు టెంకాయ కొట్టి గుంటూరు ఎంపీ పేమ్మసాని చంద్రశేఖర్ తో కలసి ప్రారంభించిన తాడికొండ శాసన సభ్యులు . అనంతరం బహిరంగ సభలో పాల్గొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఉద్దేశించి ప్రసంగించిన ఎమ్మెల్యే శ్రావణ్.

## ఆలయాల చోరీ దొంగలు అరెస్టు, వెండి, బంగారు నగలు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన గోకవరం ఎస్సై పవన్ కుమార్





**గోకవరం నవంబర్ 24 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** మండల కేంద్రమైన గోకవరం శివారు గంగాలమ్మ ఆలయంలోని అమ్మవారి వెండి నగలు చోరి మరియు కొత్తపల్లి శివాలయంలో చోరికి పాల్పడిన దుండగులను అరెస్టు చేసినట్లు గోకవరం ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్ ఆదివారం తెలిపారు .కొత్తపల్లి గ్రామంలోని రాజలింగేశ్వర స్వామి ఆలయంలో హుండీ దొంగతనం, గోకవరం గ్రామ శివారులోని గంగాలమ్మ తల్లి ఆలయం తాళాలు బద్దలుకొట్టి, గుడిలోని అమ్మవారి సుమారు అర కిలో వెండి నగలను దొంగిలించుకునిపోగా వాటిపై కేసులు నమోదు చేసిన ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్ కేసు ధర్యాప్తులో భాగంగా పేరాల నరసింహారావు అలియాస్ బాబీ, తుమ్మలనగరం గ్రామం, యటపాక మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా అని, రెండవ వ్యక్తి గుండి జగదీష్ తండ్రి వెంకటనారాయణ పురుషోత్తపట్నం గ్రామం యటపాక మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా అనువారిని అదుపులోనికి తీసుకుని వారివద్ద నుండి పన్నెండు గ్రాముల బంగారం శతమానాలు, సుమారు కేజి వెండి వస్తువులు, ఒక ఆటో, ఒక మోటార్ సైకిల్ మరియు హుండీ చిల్లర డబ్బులు రెండువేల రూపాయలు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు గోకవరంతో పాటు రాజమండ్రి, రాజానగరం, రంప చోడవరం పరిసరాల్లో పై నేరాలు చేసినట్లు ఎస్సై పవన్ కుమార్ వెల్లడించారు.

